## దుమ్ముగూడెం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఏ కరువు పెట్టిన గ్రామస్తులు



5


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 19 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ప్రజా వైద్యశాలగా గుర్తింపు పొందాలి

- టిఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ప్రారంభోత్సవంలో
- మంత్రి తుమ్మల, ఎంపీ రఘురామ ఆశీస్సులు
- పలు వైద్య పరికరాలను ప్రారంభించిన అతిథులు
- అట్టహాసంగా ప్రారంభమైన నూతన హాస్పిటల్







వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో ఆధునిక వైద్య సేవలతో వైరా రోడ్డులోని పాత ఆరోగ్య హాస్పిటల్ భవనంలో టీ ఆర్ ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ హాస్పిటల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహా పలువురు రాజకీయ ప్రముఖులు, వైద్య రంగ ప్రముఖులు హాజరై ఘనంగా ప్రారంభించారు. అధునాతన ఆర్థోపెడిక్ సర్జన్, ఖమ్మం 48వ డివిజన్ మిగతా 2లో..

## "చల్లా" మనస్సు చల్లగా...!

5



## మంత్రి తుమ్మలకు ఆత్మీయ ఆహ్వానం



3

## లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో గణితం ఉపాధ్యాయుని ఏర్పాటు చేయాలి

- భోజనం మాని ప్రిన్సిపల్ ఛాంబర్ లో బైఠాయించిన పాఠశాల విద్యార్థులు

4

## మల్లు నందిని సమక్షంలో భారీ చేరికలు

3



# ప్రజా వైద్యశాలగా గుర్తింపు పొందాలి..





(మొదటిపేజీ తరువాయి..)

కార్పొరేటర్ దంపతులు తోట గోవిందమ్మ, తోట రామారావు దంపతుల తనయుడు డా. తోట లక్ష్మణ్ కుమార్ సారథ్యంలో ప్రారంభమైన ఈ హాస్పిటల్ ప్రజా వైద్యశాలగా గుర్తింపుపొందపాలని అతిథులు ఆశీర్వదించారు. ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి సంబంధించి రింగ్ రీ కన్ స్ట్ర క్టివ్ సర్జరీలో తాను ప్రావీణ్యం కలిగి ఉన్న యువకుడు డా. లక్ష్మణ్ కుమార్ అని హాస్పిటల్‌ను ప్రారంభించిన అనంతరం వారు అన్నారు. ఖమ్మంలోని ఓ ప్రఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ యాక్సిడెంట్ కెర్ హాస్పిటల్ లో నాలుగు వేలకు పైగా సర్జరీలు విజయవంతం గా పూర్తి చేసిన వైద్యునిగా డాక్టర్ లక్ష్మణ్ కుమార్ మంచి గుర్తింపు పొందారనీ, రాబోవు రోజుల్లో సొంత హాస్పిటల్‌లో మరిన్ని విజయవంతమైన ఆపరేషన్లు చేసి సక్సెస్ కావాలని వారు దీవించారు. డా. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొని ప్రజల కోసం సేవా భావంతో పనిచేస్తానని తెలియజేశారు. తన ప్రాంత ప్రజలకు తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతన హాస్పిటల్‌ను ప్రారంభించేందకు విచ్చేసిన ప్రతీ ఒక్కరికీ డా.లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు.






**టీఆర్ఆర్.. హాస్పిటల్ జన ప్రాచుర్యం పొందాలి... ఎంపీ రఘురాంరెడ్డి**

నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ ప్రజల విశ్వాసాన్ని చూరగొని బాగా ప్రాచుర్యం పొందాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన.. అత్యవసర సేవల విభాగం, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉంటూ.. మెరుగైన వైద్య సేవలు అందిస్తూ.. మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ దంపతులకు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, గోవిందమ్మ దంపతులు, కార్పొరేటర్ శీలంశెట్టి రమ, శీలంశెట్టి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, పలువురు ప్రజాప్రతినిధులు.. తదితరులు పాల్గొన్నారు. హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పార్లమెంటు సభ్యులు రామ సాహయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, నలుమూలల నుంచి కాంగ్రెస్ అభిమానులు తోటరామారావు అభిమానులు రాజకీయాలకి అతీతంగా అన్ని పార్టీల వివిధ నాయకులు కూరగాయల మార్కెట్ కార్మికులు కార్మికులు ప్రజానీకం అందరూ ఖమ్మం పట్టణంలో ఉన్న ప్రయాణికులు అందరూ ఈ హాస్పిటల్ ఓపెనింగ్‌కి విచ్చేసిన అందరికీ హాస్పిటల్ యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియజేసినారు. ఖమ్మం నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆయన సతీమణి ప్రస్తుత 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, అయన సతీమణి 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ పాల్గొన్నారు.

## బలవంతంగా ఫార్మా పరిశ్రమలకు రైతుల భూముల స్వాధీనం తగదు..

- భూక్యా ఉపేంద్రబాయి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల రాష్ట్రంలో సంచలం కలిగించిన లగచర్ల ఉదంతంలో రైతులను అరెస్టు చేయడం , గ్రామంలో భయాందోళన వాతావరణాన్ని సృష్టించడం ఏ మాత్రం క్షంతవ్యం కాదని , బలవంతంగా ఫార్మా పరిశ్రమలకు రైతుల భూములను స్వాధినం చేసుకోవడం తగదని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి అన్నారు . సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. రైతుల అరెస్టుల ఘటనపై న్యాయ విచారణ జరిపించడంతో పాటు న్యాయ సహాయం , రక్షణ కల్పించాలని డిమాండ్? చేశారు . ఫార్మా విలేజ్? కోసం ప్రస్తుత కాంగ్రెస్? ప్రభుత్వం లగచర్లలో భూ సేకరణకు తలపెట్టిన ప్రయత్నాలు రైతులలో ఆందోళన కలిగించాయని పేర్కొన్నారు . భూ సేకరణ అంశంపై జరిగిన గ్రామసభలో ఆందోళనగా ఉన్న రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాగా ఈ సందర్భంగా కొంతమంది అధికారులపై దాడికి పాల్పడ్డారు . దీనిని సాకుగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించడం తగదని అన్నారు . అదే విధంగా ప్రతిపక్ష బీఆర్?ఎస్? ఈ అంశాన్ని రాజకీయం చేయడం సమంజసం కాదని విమర్శించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి , కార్యదర్శి చందు , సహాయ కార్యదర్శి విజయ , కార్యవర్గ సభ్యులు ప్రమీల , ఝాన్సీ , లలిత తదితరులు పాల్గొన్నారు .

## తప్పుడు కేసులు పెట్టే అధికారులను వదిలిపెట్టం...

- ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ డిజిటల్ డైరెక్టర్ దిలీప్ కొణతం అక్రమ అరెస్ట్ ను ఎమ్మెల్సీ తాతా మధు తీవ్రంగా ఖండించారు. కోర్టు ఆదేశాల మేరకు విచారణ నిమిత్తం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వచ్చిన తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ డిజిటల్ డైరెక్టర్ దిలీప్ కొణతంను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తాతా మధుసూదన్ విమర్శించారు. కోర్టు ఆదేశాలు కూడా బేఖాతరు చేయడం అంటే చట్టాలను ఉల్లంగించటమేనని అన్నారు. రాష్ట్రంలో రేవంతరెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన బదులు రాక్షస పాలన నడుస్తుందన్నారు. చట్టాలు ఉల్లంఘించి రాష్ట్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న కొంతమంది పోలీస్ అధికారులకు భవిష్యత్తులో శిక్ష తప్పదని ఎమ్మెల్సీ తాతా మధు అగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన దిలీప్ కొణతం ను బేషరతుగా విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.

# సువర్ణపురంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ సందర్శించి దాన్యం, పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఇన్స్‌పెక్టర్ మురళీ, నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# టీఆర్ఆర్.. హాస్పిటల్ జన ప్రాచుర్యం పొందాలి

- **నగరంలో కొత్త ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎంపీ రఘురాం రెడ్డి**







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ జనం విశ్వాసాన్ని చూరగొని బాగా ప్రాచుం ్యం పొందాలని ఖమ్మం ఎంపీ రామ సహా యం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన.. అత్యవసర సేవల విభాగం, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉంటూ.. మెరుగైన వైద్య సేవలు అందిస్తూ.. మంచి పేరు సంపాదించుకో వాలని ఆకాంక్షించారు. డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ దంపతులకు, నిర్వాహకుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, గోవిందమ్మ దంపతులు, కార్పొరేటర్ శీలంశెట్టి రమ, శీలంశెట్టి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, పలువురు ప్రజాప్రతిని ధులు.. తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందిని సమక్షంలో భారీ చేరికలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టంణంలో 2వ డివిజన్ నందు ఈరోజు సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వారికి ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు అనంతరం నందిని విక్రమార్క గారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క గారు






చేపడుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని వారికి అండగా ఉంటామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళు ్ల,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ 500 రూపాయలు,200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా,మహిళలకు వడ్డీలేని రుణాలు అనేక కార్యక్రమాలు చేస్తున్నారు అని తెలిపారు వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు ఆత్మీయ ఆహ్వానం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక తుమ్మల నాగేశ్వరావు గారి క్యాంప్ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అయ్యప్పల అన్నదాన పీట సభ్యులు రాంప్రసాద్ గురుస్వామి, పగడాల కిషోర్, సముద్రాల శ్రీనివాసరావు, శీలం గోపాల్ రెడ్డి, పసుపులేటి నాగ కృష్ణ తుమ్మల గారిని వారు కలిసి సన్మానించి అన్నదాన పీఠాన్ని సందర్శించవలసిందిగా కోరినారు ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా అయ్యప్పలకు దీక్షా సమయంలో అన్నదానం నిర్వధికంగా నిర్వహిస్తు అన్నదాత పీఠం ద్వారా రోజుకు సుమారు 1000 నుంచి 1500 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్న అన్నదాన పీఠం సభ్యులను అభినందించి పీఠాన్ని సందర్శిస్తానని తెలియజేయటం జరిగింది.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

- **ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కాంగ్రెస్ జెండా పేదలకు అండా దండ అనీ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడ ంలో విశేషంగా చేస్తుందని ఓబీసీ సెల్ తెలం గాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసిం హారావు అన్నారు. ఖమ్మంలోని 25వ డివిజన్లో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన నరసింహారావు మాట్లాడుతూ... కుటుంబ పోషణ భారమైన ఈ రోజుల్లో శస్త్ర చికిత్స చేయించుకోని ఆర్థికంగా వెనకబడిన బీద ప్రజలు ఏమి దిక్కుతోచని సమయంలో శస్త్ర చికిత్సకు అప్పుల భారమై తిని తినక డబ్బులు పెట్టి శస్త్ర చికిత్స చేయించుకొని నిరుపేదలైన వాళ్లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేర కు మంజూరైన లబ్ధిదారులు డోర్నాల రామా రావు రూ. 17,500, కొదుమూరి లక్ష్మి రూ. 40,000, ఎస్.కె ఆఫ్రిన్ రూ. 41,000, మొగిలిచర్ల ఉషశ్రీ రూ. 21,000, వెరసి రూ. 1,19,500 రూపాయలు విలువ గల చెక్కులను రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు 25 డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ లబ్ధిదారులు డబ్బులను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని హాస్పిటల్ మందులకు వాడుకోని ఆరోగ్యంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నగర నాయకులు యం నాగభూషణం, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, కందికొండ శ్రీను, గోజే వీరన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో గణితం ఉపాధ్యాయుని ఏర్పాటు చేయాలి

- **భోజనం మాని ప్రిన్సిపల్ ఛాంబర్ లో బైఠాయించిన పాఠశాల విద్యార్థులు**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 18 :** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఇటీవల తరచూ ఏదో ఒక విషయంపై వార్తల్లోకి ఎక్కుతుంది తాజాగా మరో విషయంతో వార్తల్లోకి ఎక్కింది. ఈ పాఠశాలకు గణితం బోధించే ఉపాధ్యాయుడు లేకపోవడంతో పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గణితం ఉపాధ్యాయుడు లేకుండానే గణితం సబ్జెక్టు పాఠాలు బోధన లేకుండానే వారి చదువులు కొనసాగుతూ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడపబడుతున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువులంటే ప్రైవేటు పాఠశాలల్లో చదువుకున్న దీటుగా ఈ పాఠశాలలలో చదువులు చెబుతారు అనేది విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం. ఆ నమ్మకంతోనే మండలంలో అనేక గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు హాస్టళ్లు ఉన్నప్పటికీ తమ పిల్లలను గురుకుల పాఠశాలల్లో గాని ఏకలవ్య పాఠశాలలలో గాని చేర్పించాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ పడుతుంటారు ఆసక్తి చూపుతుంటారు. ఈ పాఠశాలలో సీటు దొరకడమే తమ పిల్లల అదృష్టం అనుకుంటారు. కానీ ఈ పాఠశాలలో ఈ పాఠశాలలో చదువు మాత్రం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించినంతగా లేదని చెప్పక తప్పదు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య ఈ పాఠశాలను సందర్శించి తానే స్వయంగా ఆ పాఠశాలకు చెందిన




విద్యార్థినీ విద్యార్థులను పలు సబ్జెక్టులలో పాఠాలను చదివి వినిపించమని కోరగా ఆ పాఠశాల విద్యార్థులు అంతంత మాత్రంగానే పుస్తకంలో ఉన్నది ఉన్నట్లు చదవడానికి ఇబ్బంది పడుతూ చదివారు. ఆదివాసీ విద్యార్థిని విద్యార్థులకు మిగతా విషయాలలో లోటుపాట్లు ఎలా ఉన్నా కనీసం చదువునైనా చక్కగా చెప్పండని ఆనాడే ఏకలవ్య పాఠశాల అధికారిని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆయన సున్నితంగా మందలించారుఅంటే ఆ పాఠశాల చదువులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికే పూర్తి కావలసిన సిలబస్ అన్ని సబ్జెక్టులో అంతంత మాత్రంగానే అవ్వగా గణితం సబ్జెక్టు సంబంధించి బోధించే నాథుడే లేక గణితం సబ్జెక్టు అటకెక్కింది అప్పుడప్పుడు అదే పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు గణితం పాఠాలు బోధిస్తున్నా పూర్తిస్థాయిలో గణితం ఉపాధ్యాయుడు లేక విద్యార్థినీ విద్యార్థులకు ఆ సబ్జెక్టులో ఇబ్బందులు తప్పడం లేదు. నవంబర్ నెలతో సిలబస్ పూర్తి అయ్యి తిరిగి పూర్తయిన సిలబస్ పై రివిజన్ ప్రారంభించవలసిఉండగా గణితం సబ్జెక్టుకు ఏకంగా పాఠశాలలు ఉపాధ్యాయుడు లేకపోవడంతో మేము చదువులెట్లా చదివేదని సబ్జెక్టులో మా చదువు అంతత మాత్రమే ఉందని భావించిన ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అత్యవసరంగా గణితం ఉపాధ్యాయుని ఏర్పాటు చేయాలని అప్పటివరకు భోజనం కూడా చేయమని



సోమవారం మధ్యాహ్నం ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ ఛాంబర్ లోకి వెళ్లి బైఠాయించారు. పాఠశాల చెందిన పలువురు ఉపాధ్యాయులు బ్రతిమలాడినప్పటికీ విద్యార్థులు ససేమీరా ఒప్పుకోలేదు. దీంతో ఆ పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు. ఈ ఒక్కసారికి భోజనం చేసి మళ్లీ వచ్చి ప్రిన్సిపల్ ఛాంబర్ లో గణితం ఉపాధ్యాయుని కోసం మీ ఆందోళన కొనసాగించవచ్చునని నచ్చ చెప్పడంతో విద్యార్థులు వెళ్లి భోజనం చేశారు. గణితం ఉపాధ్యాయుడు కోసం ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపల్ ఛాంబర్ లో బైఠాయించిన విషయం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఆదివాసీ నాయకులకు తెలియడంతో ఈ సమస్యపై జోక్యం చేసుకున్న ఆదివాసి సంఘాల నాయకులు తెల్లం నరేష్ మట్టా నరసింహారావులు సొంది మల్లు దొర పాఠశాల ఎస్ఎంఎస్ కమిటీ చైర్మన్ కారం గోపాల్ లు శరవాణి ద్వారా ఏకలవ్య ఆర్ సి ఓ తో మాట్లాడి లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడి కొరత, ఆ సబ్జెక్టులో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను, గణితం ఉపాధ్యాయుడు కోసం పాఠశాల విద్యార్థులు భోజనం మాని బయటాయించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో మంగళవారం మధ్యాహ్నం లోపు అవసరమైతే గణితం ఉపాధ్యాయుడిని ఆ పాఠశాలకి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆదివాసి సంఘాల నాయకులు తెలిపారు.

## సేవా శతజయంతి ఉత్సవాలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకు ఆహ్వానం



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 18** ఈనెల 20 వ తేదీన హైదరాబాద్ గాంధీ భవన్ లో జరగబోయే సేవాదళ్ శత జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకి కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకట రమణారెడ్డి ఆహ్వానాన్ని అందించారు. రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి కోదుమూరి దయాకర్ రావు ఆదేశాల మేరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కి ఆహ్వాన పత్రిక అందిస్తున్నట్లు భద్రాచలం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకట రమణారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ బ్లాక్ అధ్యక్షులు గర్నేపల్లి అశోక్ కుమార్, టౌన్ అధ్యక్షులు దేశ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## అపార్ట్‌మెంట్‌లో నిబంధనలు పెట్టిన వారి పై తగు చర్యలు తీసుకోవాలి

- **రూరల్ సీఐ కి వినతి పత్రం**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకులు కృష్ణారెడ్డి , అపార్ట్మెంట్లలో ఎస్సీ , ఎస్టీ , ముస్లిం మైనారిటీ వర్గాల వారికి ఇల్లు కిరాయికి ఇవ్వకూడదని నిబంధన పెట్టి ఫ్లాట్ ఓనర్ ఇమామ్ పాషా కు , వాచ్మెన్ కు కమిటీ వారు ఆదేశాలు జారీ చేశాడు . అపార్ట్మెంట్ బయట ఫ్లెక్సీ కూడా పెట్టారు . ముస్లిం మైనారిటీ , ఎస్సీ , ఎస్టీ కులాల వారి మనోభావాలను కించపరిచే విధంగా ఆదేశాలు జారీ చేయడం , ఫ్లెక్సీ పెట్టడం సరైనది కాదని వెంటనే వారిపై తగు చర్యలు తీసుకుని అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రూరల్ సీఐ రాజు కు పిటిషన్ అందజేయడం జరిగింది . ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఎక్కడ కూడా పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో శరత్ నాయక్ , రమేష్ నాయక్ , శోభన్ నాయక్ , లచ్చు నాయక్ , రవి రాథోడ్ , లింగ నాయక్ , నెహ్రూ నాయక్ , వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆకుతోట, చిర్రా అభిందనలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం లో నూతన కార్యదర్శిగా ఎన్నికయిన టీయూడబ్లుదయూ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ (సాక్షి బ్యూరో) , కోశాధికారిగా ఎన్నికైన టీకే జిల్లా ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు (టీబిన్యూస్ బ్యూరో)కి అభినందనలు తెలియజేసిన యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి చిర్రా రవి. సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినటువంటి ఇంటి స్థలం



అందివ్వడంలో కీలక భూమిక పోషించాలని ఆదినారాయణ సూచించారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇప్పించే వరకు తమ యూనియన్ అండగా ఉంటుందని ఆదినారాయణ తెలిపారు. సొసైటీ కార్యవర్గం లో నూతనంగా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన పాపారావు గారి కి టీయూడబ్ల్యూజే పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.

## నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 18:** మండల పరిధి నర్సాపురం సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రత్యేక తరగతులలో అల్పాహార వితరణ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం లాంఛనంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పదవ తరగతి విద్యార్థులకు 90 రోజులపాటు అల్పాహారం నిర్వీర్యంగా అందించడానికి ఏర్పాటు చేసినట్టు భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలాజీ తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం జిల్లా కలెక్టర్ సూచన మేరకు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచటం లో ప్రయత్నంలో భాగంగా ప్రతిరోజు పాఠశాల అనంతరం పదో తరగతి ప్రత్యేక తరగతుల్లో హాజరయ్యే విద్యార్థులందరికీ అల్పారాన్ని అందిస్తున్నట్టు రోటరీ క్లబ్ దుమ్ముగూడెం బాధ్యులు సుధాకర్ రెడ్డి,గుప్తా తెలిపారు. రోటరీ క్లబ్ ద్వారా పాఠశాల విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తుందని దానిలో భాగంగా భవిష్యత్తులో పాఠశాల మంచినీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయటానికి ప్రధానోపాధ్యాయులకు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ప్రధాన కార్యదర్శి సాగర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ నాగ రాజా శేఖర్, రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బాలాజీ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. సమావేశంలో పలు వక్తలు మాట్లాడుతూ పాఠశాలలో గుణాత్మకమైన విద్యను సాధించటంతో పాటు ఆలాధకరమైన వాతావరణాన్ని రూపొందించడంలో పాఠశాల ఉపాధ్యాయ బృంద అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "చల్లా" మనస్సు చల్లగా...!

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

అతని ఇంటి పేరుకు తగ్గట్టుగానే ఆయన మనస్సు కూడా చల్లనైనది. శుభమైనా.... అశుభమైనా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం అతనికి అలవాటు... తన అభిమాన నాయకుడు పొంగులేటే ఆయన సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి.... ఆయన మరెవరో కాదు ఖమ్మం నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంకు చెందిన చల్లా కృష్ణ.

**కాంగ్రెస్ పార్టీ పై మక్కువ... పొంగులేటి స్ఫూర్తితో...**

చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ అంటే ఆయనకు మక్కువ ఎక్కువ... గడిచిన ఇరవై ఏళ్లుగా పార్టీ తరుపున జరిగే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నాడు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అంటే కృష్ణకి ఎనలేని అభిమానం. గతంలో పార్టీలు వేరు అయినప్పటికీ అతనిపై అభిమానాన్ని ప్రదర్శిస్తూనే వచ్చాడు. ప్రస్తుతం పొంగులేటి కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉండటంతో ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతున్నాడు. దానవాయిగూడెం ప్రజలకు అంతా శుభమే జరగాలనే సంకల్పంతో, ప్రజాప్రతినిధి హోదా లేకపోయినప్పటికీ సొంత ఖర్చుతో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కొనసాగుతూ తనవంతు సహాయ సహకారాలను అందిస్తున్నాడు.

**శుభమైనా... అశుభమైనా తోడ్పాటు...**

గడిచిన రెండేళ్లుగా 59వ డివిజన్ కు చెందిన పేద ప్రజల ఇళ్లల్లో జరిగే ఏ శుభమైనా... అశుభమైనా అతని తోడ్పాటు ఉండాల్సిందే... చిన్నప్పటి నుంచి అక్కడే పుట్టి పెరిగిన కృష్ణకు స్థానిక స్థితిగతులు అంతా తెలుసు. ఎవరైనా ఫలానా శుభకార్యక్రమం జరుపుతున్నాం రండి అన్న అని ఆహ్వానిస్తే చాలు. వారి ఇంటికి వెళ్లి అతిథ్యం స్వీకరించడంతో పాటు



వారికి ఎంతో కొంత తోడ్పాటు అందించడం ఆయన అలవాటు చేసుకున్నాడు. అనారోగ్యంతో బాధపడే వారిని పరామర్శించి ఆసుపత్రిలో చూపించుకోమని వైద్యం కోసం ఖర్చులకు, చనిపోయిన మృతుల కుటుంబాలను



ఓదార్చి దశదిన ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయంతో పాటు బియ్యం ఇతర నిత్యావసరాలను సాయంగా అందించడం లాంటి సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నాడు. ఇతర సమస్యలతో బాధపడే వారిని అక్కున చేర్చుకుని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాడు.

**వరదల్లోనూ సాయం....**

గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు దానవాయిగూడెం కూడా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో డివిజన్ ప్రజల కోసం ప్రత్యేకంగా నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసి మూడుపూటల అన్నపానీయాలను అందించాడు. బురదమయంగా మారిన రోడ్లకు తన సొంత ఖర్చుతో మట్టి రోడ్లను వేయించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే 59వ డివిజన్‌లో గడిచిన రెండేళ్లుగా ఆయన చేస్తున్న సేవలు కోకొల్లలు, ప్రజాప్రతినిధి హోదా లేకపోయినప్పటికీ తన సొంత ఖర్చుతో తమను అయిన వారి కంటే ఎక్కువగా చూసుకుంటున్నాడని



స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రారంభోత్సవానికి సిద్ధంగా రామాలయం, ముత్యాలమ్మ ఆలయాలు...**

స్థానికంగా దేవాలయాలు ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రత్యేక చొరవ తీసుకుని ఆలయ కమిటీలను ఏర్పాటు చేసి రామాలయం, ముత్యాలమ్మ ఆలయాలను నిర్మిస్తున్నాడు. సుమారు రూ.30లక్షలకు పైగా ఆలయ నిర్మాణాలకు ఖర్చవుతుండగా అందులో సగానికి పైగా ఇతనే ఖర్చు పెట్టి ఆ ఆలయాలను నిర్మిస్తుండటం విశేషం. ప్రస్తుతం ఇవి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయి. వీటితో పాటు డివిజన్ లో జరుపుకునే వినాయక చవితి, దసరా, బతుకమ్మ ఉత్సవాలకు విరాళాలు ఇచ్చి వాటిని ప్రోత్సహించడం ఇతని ఆనవాయితీ.

**కార్పొరేటర్ గా గెలిపిస్తే సుందరంగా తీర్చిదిద్దుతా....:చల్లా కృష్ణ, 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

నాకు మంత్రి పొంగులేటి శీనన్న స్ఫూర్తి... ఆయన స్ఫూర్తితోనే గత రెండేళ్లుగా డివిజన్ లో విస్తృత సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నాను.ఇక్కడి ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలన్నదే నా కోరిక. వారి కోసం ఎన్ని సేవా కార్యక్రమాలు చేయడానికైనా నేను సిద్ధం. రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో నాకు కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం ఇస్తే గెలిచి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. ఖమ్మం నగరంలో అన్ని డివిజన్లలో కెల్లా దానవాయిగూడెంను అత్యంత సుందరంగా ఉంచాలన్నదే నా తపన.

# దుమ్ముగూడెం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఏ కరువు పెట్టిన గ్రామస్తులు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 18:** దుమ్ముగూడెం మండల పరిధి లో భాగంగా సోమవారం భద్రాచలంఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



వెంకట్రావు దుమ్ముగూడెం లో డబుల్ బెడ్రూం పరిశీలనకు రాగా దుమ్ముగూ డెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కి దుమ్ముగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఏ కరువు పెట్టారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ నీటి సమస్య, రిపేర్ కి నోచుకోని చేతి పంపుల సమస్యపై నూతనంగా నిర్మించవలసిన సీసీ రోడ్ల గురించి తదితర సమస్య లపై వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలించిన ఆయన సర్వే జరుగుతున్న తీరును సర్వే అధికారులు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు లంక శ్రీనివాసరావు అబ్బులు , డబుల్ బెడ్ రూమ్ ప్రాంత ప్రజలు యువత పాల్గొన్నారు.